విశాఖ ఉక్కు కోసం పీసీసీ అధ్యక్షురాలు చేస్తున్న ధర్నాకు జిల్లా కాంగ్రెస్ నేతలు మద్దతు

విశాలాంధ్ర-జలుమూరు: విశాఖ ఉక్కు కోసం మంగళవారం స్టీల్ ప్లాంట్ ముందు ధర్నా చేస్తున్న పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి చేస్తున్న ధర్నాకు శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసన్నపేట నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి కృష్ణారావు, మామిడి సత్యనారాయణ సంఘీభావం తెలిపారు. వీరితోపాటు ఎచ్చెర్ల ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జిలు కూడా పాల్గొన్నారు. మామిడి సత్యనారాయణ తెలిపారు.

బలవంతపు భూ సేకరణ చేస్తే సహించేది లేదు

విశాలాంధ్ర-మందస: ఉద్దాన ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో బలవంతపు భూసేకరణ చేస్తే సహించేది లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవిందరావు సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం మందస మండలం మీల గంగువాడ, రాంపురం గ్రామాలలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో కళా జాతాను ప్రారంభించారు. ఈ సభకు పోరాట కమిటీ అధ్యక్షులు కొమరవాసు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్గో ఎయిర్‌పోర్ట్ పేరుతో ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు బదలాయించడం అభివృద్ధి ఎలా అవుతుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును వారు ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యాల నుండి ఈ ప్రాంతాన్ని కాపాడడంలో జీడి కొబ్బరి,పనస, మునగ వంటి చెట్లు రక్షణ గోడలా ఉన్నాయని వారన్నారు. తీర ప్రాంతంలో ఉన్న లక్షలాది చెట్లు నరకడం పర్యావరణ విధ్వంసం కాదా అని వారు ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో జిల్లాలో విధ్వంసం సృష్టిస్తారా అని వారన్నారు. కార్గో ఎయిర్ పోర్టు కేవలం సరుకుల రవాణా కోసం మాత్రమే అని, అందు వలన మూల పేట పోర్ట్ కు కేటాయించిన 2279 ఎకరాల్లో 300 ఎకరాలు కార్గో ఎయిర్ పోర్టుకు కేటాయిస్తే జిల్లాలో భూసేకరణ అవసరం లేదని వారు సూచించారు. ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు బదలాయింపు చేస్తే జిల్లా అభివృద్ధి కాదని, జిల్లాలో వంశధార రిజర్వాయర్ పూర్తి చేసి చివర భూములు వరకు రెండు పంటలకు నీరు ఇస్తే జిల్లా ప్రజలకు 10 వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి అనుబంధ పరిశ్రమలు వస్తాయని, వేలాది మందికి ఉపాధి దొరుకుతోందని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా, సాగునీరు అందించకుండా అభివృద్ధి ఎలా జరుగుతుందని వారు ప్రశ్నించారు. బలవంతపు భూసేకరణ ఆపాలని సముద్రతీర ప్రాంతాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టొద్దని వారు హెచ్చరించారు. కార్గో ఎయిర్ పోర్ట్ కు వ్యతిరేకంగా దశల వారి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు చెప్పారు.ఈ కళా జాతాలో అనేక మంది కళాకారులు కార్గో ఎయిర్ పోర్టుకు వ్యతిరేకంగా కళా రూపాలను ప్రదర్శించగా చూపరులను ఆకట్టుకుంది . ఈ కళా జాతాలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు వంకల మాధవరావు, పోరాట కమిటీ కార్యదర్శి జోగి అప్పారావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ గణపతి, జీడి రైతు సంఘం జిల్లా కార్యదర్శి తెప్పల అజయ్ కుమార్, ప్రజా కళాకారులు కోనారి హేమ సూధన్,కె బాలాజీరావు, సొర్ర రామారావు, ఆర్ చిరంజీవి, శ్రీకాంత్,ప్రజా సంఘాల నాయుకులు కె హేమారావుచౌదరి, యం వినోద్కుమార్, సి హెచ్ రవి,పోరాట కమిటీ నాయకులు సి హెచ్ ధనుంజయ, లండ ఈశ్వరరావు,వి సాంబమూర్తి, జోగి శ్రీదేవి, పొట్టి యశోద, పొట్టి ఊర్మిళ, జి లోకనాదం, పి ధర్మారావు, పి యోగి, ఎన్ పరుశు రాం, ఆర్ చలపతి, యం శేఖర్, జి జోగారావు, పి యర్రయ్య,దున్న రామారావు, యం సంతోష్, టి లక్ష్మీనారాయణ, డి సురేష్, జుత్తు జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

అయాలు, స్వీపర్‌లు, వాచ్‌మెన్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐటీయూసీ నాయకులు టి.తిరుపతిరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, ఆయాలు, వాచ్‌మెన్ ఉద్యోగ భద్రత కల్పించి, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయాలని ఏఐటియుసి నాయకులు టి.తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంవద్ద మంగళవారం మున్సిపల్ స్కూల్ స్వీపర్లు, ఆయాలు, వాచ్‌మెన్‌ల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ తరతరాలు నుండి ఈ పనులు చేస్తున్నా గొర్రెకు బెత్తడు తోకలాగ ఉంది వీరి జీవితాలన్నారు. 4వేల రూపాయలు లతో ఎలా బ్రతకాలో ప్రభుత్వ పెద్దలు చెప్పాలని కోరారు. ఏవిధమైన ఉద్యోగ భద్రత లేని జీవితాలు అని అన్నారు. తక్షణమే 21వేల రూపాయలు జీతం పెంచాలని, పి. ఎఫ్, ఇఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పార్ట్ టైమ్ ఉద్యోగులని చెప్పి, పూర్తి గా సుమారు 12గంటలు పని చేయించుకోవడం ఏమి న్యాయం అని ప్రభుత్వ చర్యలు విమర్శించారు. గ్రాట్యూటీ 2లక్షలు చెల్లించాలని కోరారు. రిటైర్, అలాగే చనిపోయిన వారి స్థానల్లో వారి వారసులుకు ఉపాది అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్ ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరంమున్సిపల్ కమిషనర్ పి.వి.డి. ప్రసాదరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో నాయకులు టి.పార్వతీ, షేక్ భాను, ఎమ్. రవణమ్మ, కుమారి, జయమ్మ, కె.లక్ష్మి, ఎమ్. పార్వతీ, వరలక్ష్మి, శ్రీను, పాపారావు, కిషోర్, రాము తదితరులు పాల్గొన్నారు.

రూ.12 కోట్లతో 14 ఎత్తిపోతల పథకాలు

ప్రతి ఎకరాకు సాగునీరు అందాలి
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి/కోటబొమ్మాళి : టెక్కలి నియోజకవర్గం లో 12 కోట్ల రూపాయలతో 14 సాగునీటి ఎత్తిపోతల పథకాలు పనులు చేయించడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అమలు, పనితీరుప నీటిపారుదల అభివృద్ధి సంస్థ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న లిఫ్ట్ ఇరిగిగేషన్ పరిస్థితి వాటి పనితీరుపై అధికారులకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 14 ఉన్నాయని తెలిపిన అధికారులు, వీటన్నిటినీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని అధికారులకు ఆదేశించారు. అధునీకరణ పనులు చేపట్టేందుకు ఎంతనిధులు అవసరమో ప్రతిపాధనలు తయారుచేయాలని సూచించారు. శ్రీపురం, కురుడు, పొడుగుపాడు, నాయారణవలస, కొత్తపేట, నారాణపురం, చిన్నసాన, నిమ్మాడ, పోలవరం, సుబంద్రాపురం, మదనగోపాలసాగరం, ఎత్తపోతల పథకానికి రూ. 12 కోట్ల వరకు నిధులు అవసరం ఉంటుందని మంత్రికి వివరించిన అధికారులు,

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి : నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచన చేశారు, నిధులు మంజూరు చేసే బాధ్యతనాదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి నిధులు మంజూరు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తొలి ప్రధాన్యత క్రమంలో మదనగోసాగరం పనులు పూర్తి చేయాలని సూచించారు.రూ. 4.80 లక్షలు అవసరం ఉంటుందని వివరించిన అధికారులు.

నేరుగా రైతులను కలవండి : నియోజకవర్గంలో పర్యటించినప్పుడు కొన్ని గ్రామాల ప్రజలు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని తమ దృష్టికి తీసుకువచ్చారని నూతనంగా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని, అధికారులకు ఆదేశించారు. బూరగాం, గొదలాం, లింగాలవలస, గ్రామాలకు వెళ్లి రైతులతో మాట్లాడాలని సూచించారు. సమావేశంలో ఈఈ కె.వి. సుబ్రహ్మణ్యం, డిఇ కామరాజు, పందిరి శ్రీనివాస్ రావు,తదితరులు పాల్గొన్నారు.

నాలుగు ఇళ్లలో చోరీ

6 తులాల బంగారం, 10 తులాల వెండి అపహరణ

విశాలాంధ్ర-పలాస : మండలం వీరభద్రాపురం గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున నాలుగు ఇళ్లలో ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడి 6 తులాల బంగారం, 10 తులాల వెండి అపహరించారు. బాధితులు కథనం ప్రకారం వీరభద్రాపురం గ్రామంలో తలగాపు మల్లేసు, కయల డిల్లీరావు, పైల కేశవరావు, తలగాపు రామారావు ఇళ్లలో ఇద్దరు దొంగలు చోరీకి పాల్పడ్డారు. ముందుగా పైల కేశవరావు, తలగాపు మల్లేల్లో దొంగలు చోరీకి యత్నించగా ఏమి దొరకకపోవడంతో అదే సమయంలో కాయల డిల్లీశ్వరరావు ఇంటిలో పది తులాల వెండి ఆభరణలు, మొబైల్ ఫోన్ చోరీ చేశారు. అనంతరం తలగాపు రామారావు భార్య ఇంటిలో నిద్రిస్తుండగా ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలతాడుతో పాటు, బంగారపు చైనును దొంగలించి పరారీ అవుతున్న సమయంలో ఆమెకు మెళుకవచ్చి కేకలు వేయగా ఆమె కుమారుడు జోగారావు దొంగలను వెంబడించినప్పటికీ చేతికి చిక్కలేదు. ఇరువురు దొంగలు రెండు వైపుల పరుగులు తీయడంతో ఏమి చేయలేక వెనుతిరిగారు. దీనిపై కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేయగా, శ్రీకాకుళం నుంచి క్లూస్ టీం, స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి, దీనిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ తెలిపారు.

మరణించిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

- నగదు చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శ్రీకాకుళం జిల్లా హెూంగార్డు యూనిటుకు చెందిన హెూంగార్డు సింగూరు రాజేశ్వర రావు ఆర్మ్ రిజర్వ్ ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో రాజేశ్వరరావు సతీమణి సింగూరు లక్ష్మి నకు శ్రీకాకుళం జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు అందరు స్వచ్ఛందంగా అందించిన ఒక రోజు దినసరి వేతనాన్ని (అలవెన్స్) సమకూర్చి ఆర్థిక సహాయం రూపంలో మొత్తం రూ.4 లక్షల, 4 వేల రూపాయలు- నగదు చెక్కును శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి మంగళవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో అందించారు. హెూంగార్డులు విధి నిర్వహణలో మృతి చెందిన లేదా పదవీ విరమణ పొందిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు హెూంగార్డులంతా తమ ఒక రోజు వేతనాన్ని విరాళంగా అందిస్తున్నారు. సహచర ఉద్యోగికి సహాయం చేస్తూ హెూంగార్డు అందరు ఐక్యత భావాన్ని చాటారుని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కెవి రమణ, ఏ.ఓ సి హెచ్ గోపినాథ్, డిఎస్పీ ఎల్.శేషాద్రి, అర్ఎస్సై వెంకట రమణ పాల్గొన్నారు.

ఖరీఫ్ నాటికి కాలువలు అన్ని సిద్ధం కావాలి

- అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలి
- ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: రానున్న ఖరీఫ్ నాటికి రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా సాగునీటి కాలువలను సిద్ధం చేయాలని నీటిపారుదల శాఖ అధికారులకు ఎమ్మెల్యే గొండు శంకర్ సూచించారు. నగరంలోని ఎస్ ఈ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే శంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేజర్ మైనర్ ఇరిగేషన్ పనులకు సంబంధించి అధికారులతో చర్చించారు. రెగ్యులర్, ఆర్ఎంసి బైరిదేశి గెడ్డకు సంబంధించిన పనులను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి ఏ మేరకు జరుగుతున్నాయో తెలుసుకున్నారు. ఖరీఫ్ కు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచి చిన్న కాలువలను ఎం జి ఆర్ఎంఎస్ నిధులతో కాలువల్లో పనులు చేపట్టాలని చెప్పారు. చెక్ డ్యాములను, ఇతర నీటిపారుదల శాఖకు సంబంధించిన పనులు కూడా ఎంజిఎన్ ఇఆర్ఎస్ నిధులతో చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం నుంచి మెయింటెనెన్స్ నిధులు మంజూరైన వెంటనే మెయిన్ కెనాల్ పనులను కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నమని తెలిపారు. సాగునీటి సంఘం చైర్మన్లు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పనులను చేపట్టాలని రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అరవల రవీంద్ర, ఇతర సాగునీటి సంఘాల చైర్మన్లు, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి/ కోటబొమ్మాళి : వివిధ అనారోగ్య కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఆర్థిక సహాయంఅందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు రూ. 7,71,067 లక్షలు చెక్కులను తొమ్మిది మంది లబ్ధిదారులకు మంత్రి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని ఆశయంతో నా వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేటు వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్ధిదారులుఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధి దారులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

9న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-నరసన్నపేట : నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మే 9 శుక్రవారం ఉదయం 9 గంటల నుండి జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేళాలో దాదాపు 12 ప్రైవేట్ కంపెనీలు పాల్గొని 615 ఖాళీలకు నియామకాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీఫార్మసీ చదివిన 18 నుండి 30 ఏళ్ల మధ్య వయసున్న నిరుద్యోగులు అర్హులని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా (నైపుణ్యండాట్ఏపీ డాట్‌జీవోవీడాట్‌ఇన్) వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని, రిఫరెన్స్ నంబర్, రెజ్యూమే, ఆధార్, విద్యార్హతల ఒరిజినల్స్, జెరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో కలిసి ఉదయం 9 గంటలకు మేళా ప్రాంగణానికి రావాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు 99499 00672, 94932 90012 నంబర్లలో సంప్రదించవచ్చని చెప్పారు.

ఆహార భద్రత నియమాలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు

- జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో ఆహార భద్రత నియమాలు పాటించని వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ మంగళవారం తెలిపారు. ఆహార భద్రత నియమాలు పాటించని వ్యాపారులపై ఆయన కలెక్టర్ కార్యాలయంలో విచారణ చేసి రూ.1,20,000/-లు జరిమానా విధించినట్లు వివరించారు. ఆహార పదార్థాల తయారీ, అమ్మకాలు చేసే వారు అక్రమాలకు పాల్పడిన వారిపై ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం-2006లోని నియమ, నిబంధనల ప్రకారం చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వలకు పనులు చేపట్టాలి

- డ్వామా అధికారులకు సూచించిన ఎమ్మెల్యే శంకర్

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్: గ్రామీణ ప్రాంతాల్లో గోశాలలు మరియు పశువుల నీటి తొట్టెలు నిర్మాణానికి మెరుగుపరిచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. కలెక్టరేట్ లో ఎమ్మెల్యే శంకర్ డ్వామా అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో భూగర్భ జలాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షపు నీటిని సేకరించి నిల్వ చేయడం, మట్టిని కాపాడటం, భూగర్భ జలాలను పునరుద్ధరించాలని చెప్పారు. నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం, నీటి దుర్వినియోగాన్ని తగ్గించడం, నీటి నిర్వహణను పర్యవేక్షించడం, నదుల నీటి ప్రవాహాన్ని నియంత్రించడం, కాలుష్యం నివారణ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ బి. సుధాకరరావు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కిశోరి వికాసం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది

- కవిటి సెక్టార్ సూపర్వైజర్ డి. పల్లవి

విశాలాంధ్ర-కవిటి: కిశోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన,సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూత నిద్దామని కవిటి సెక్టార్ సూపర్వైజర్ డి పల్లవి అన్నారు. ఈ మేరకు మంగళవారం కవిటి మండలంలోని బల్లపుట్టుగ అంగనవాడి కేంద్రంలో కిషోర్ వికాసం వేసవి ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూత నివ్వనున్నట్టు వివరించారు. 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సంరక్షణ కార్యదర్శి శారద పాడి, ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడి కార్యకర్తలు సీహెచ్ భారతి, ఎస్ లక్ష్మీ, బి. శశి, ఎం. తిలోత్తమ,కె.జ్ఞాన జ్యోతి, గ్రామ మహిళా సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో గణితంపై అవగాహన

విశాలాంధ్ర-నందిగాం : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకులు సత్తారు ఉదయకిరణ్ విద్యార్థులచే మంగళవారం గణితంపై అవగాహన కల్పించారు. వేసవి శిజ్ఞాన శిబిరంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

అనుచితి వ్యాఖ్యలు చేసిన ఎంఎల్‌హెచ్పిలపై చర్యలు తీసుకోవాలంటూ ధర్నా

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రభుత్వ వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎంఎల్ హెచ్ పి లు చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఫీల్డ్ వైద్య సిబ్బంది సంతబొమ్మాళి మండలం బోరుభద్ర పీ హెచ్ సీ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఏ ఎన్ ఎం లు, ఆశా వర్కర్స్ కు జీతాలు చెల్లించిన సమయంలో కించపరిచే విధంగా, చదువు లేదంటూ పని చేయడం లేదంటూ మాట్లాడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలంటూ వైద్యాధికారి డాక్టర్ అవనీకి వినతిపత్రం సమర్పించారు. యూనియన్ సభ్యులు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం త్వరగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-పలాస : అర్బన్ హౌసింగ్ లో గల పెండింగ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు సిబ్బందిని సూచించారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ ఆదేశాల ప్రకారం మంగళవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో గల రామకృష్ణాపురం లేఔట్ లో పెండింగ్ లో గల ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఆదేశించిన నేపథ్యంలో ఆదేశము లను అనుసరించి మంగళవారం కమిషనర్ నడిపేన రామారావు పురపాలక సంఘ కార్యాలయంలో అందరు ఎమినిటీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ పురపాలక సంఘము రామకృష్ణాపురం లేఔట్ నకు సంబంధించి 1963 ఇండ్లకు గాను 1407 ఇల్లు పూర్తికాబడినవి అని, ఇంకను మిగిలి ఉన్న 556 పెండింగ్ ఇండ్ల కు కేవలం 91 ఇండ్లు మాత్రమే పూర్తిగా పూర్తి చేయబడి ఉన్నందున దీనిపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయగా, కమిషనర్ రామారావు అందరు ఎమినిటీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి మిగిలి ఉన్న 465 ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు.ఈ విషయమై ఎవరైనా సిబ్బంది అలసత్వం వహించిన యెడల వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘంలో గల ఎమినిటీ కార్యదర్శులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్‌జిఎస్ టెక్నికల్ అసిస్టెంట్లకు బదిలీ వేటు?

విశాలాంధ్ర-జలుమూరు : గ్రామీణ ఉపాధి హామీ పథకం అభివృద్ధిలో భాగమైన టెక్నికల్ అసిస్టెంట్లకు బదిలీ ఉండవచ్చని ప్రభుత్వం, జిల్లాస్థాయి అధికారులు మల్లగుల్లలు పడుతున్నారు. దశాబ్దం కాలం క్రితం నుండి ఒకే చోటలో పనిచేస్తున్నందువల్ల వారిపై బదిలీ వేటు తప్పదని తెలిసింది. నరసన్నపేట నియోజకవర్గం నాలుగు మండలాల్లో సుమారు 30 మంది వరకు టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారని ముఖ్యంగా స్థానికులు అయి ఉండకూడదని ప్రభుత్వ జీవో ఉన్నప్పటికీ వీరు స్థానికంగా సంవత్సరాలు తరబడి పని చేస్తున్నట్లు కనుకనే వీరిని బదిలీ చేస్తే అభివృద్ధి మరింత జరుగుతుందని పలు వురు అభిప్రాయ వ్యక్తపరుస్తున్నారు. ఒక్కొక్క టెక్నికల్ అసిస్టెంట్ నాలుగు నుండి ఆరు పంచాయతీల వరకు బాధ్యతలు ఉన్నందున గ్రామస్థాయిలో జరిగే ఉపాధి హామీ పనుల్లో పర్యవేక్షణలోపిస్తుందని విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. సారవకోట, జలుమూరు, పోలాకి, నరసన్నపేట మండల పరిధిలోగల టెక్నికల్ అసిస్టెంట్లు చాలా మేరకు లోకల్ వారైనందున స్థానికంగా పలు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయం జిల్లా దుమా పీడీని వివరణ కోరగా ప్రభుత్వం ప్రత్యేక జీవో ఇస్తే వీరికి బదిలీలు ఉంటాయని అది కూడా చర్చ జరుగుతున్నట్లు పిడి తెలిపారు.

పట్టణంలో 16 మోటార్లు సీజ్

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఆమదాలవలస పురపాలక సంఘ పరిధిలో పట్టణ తాగునీటి సరఫరా సిబ్బంది అక్రమంగా తాగునీటిని తోడేస్తున్న 16 మోటార్లను సీజ్ చేసి డమ్మీ వేశారు. విశాలాంధ్రలో మంగళవారం ప్రచురితమైన "పట్టంలో తాగునీటికి కటకట" అన్న కథనానికి అధికారులు స్పం దించారు. ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు, కళ్యాణ మండపం దరి, వరదా వారి కోటర్స్, కుసుమంచి వారి వీధుల్లో అక్రమంగా నీటి చౌర్యానికి పాల్పడుతున్న వారిని గు ర్తించి మోటార్లను సీజ్ చేశారు. కులాయి విడిచి పెట్టే సమయంలో మోటార్లతో నీటిని తరలిస్తున్న కార ణంగా దిగువ ప్రాంతాల వారికి తాగునీరు అందక అనేక ఇబ్బందులు పడుతూ కార్యాలయానికి రోజు రోజుకు ఫిర్యాదుల సంఖ్య పెరిగింది. దీంతో పత్రికలో వచ్చిన కథనాన్ని ఆధారంగా తాగునీటి సరఫరా సి బ్బందితో పట్టణంలోని పలు ప్రాంతాల్లో అక్రమ మోటార్లను తొలగించారు. మున్సిపల్ సిబ్బంది అధికారులు అక్రమ మోటార్లు తొలగించిన కార్య క్రమంలో పాల్గొన్నారు.

అక్రమ మోటార్ల ఉంటే చర్యలు... పురపాలక సంఘంలో వేసవి దృశ్య ప్రజలకు మంచి నీటి సరఫరా చేయటంలో అంతరాయాలు ఏర్పడు తున్న అంశాలపై సమీక్ష నిర్వహించి తాగునీటి సర ఫరా సమయంలో అక్రమంగా మోటార్లతో నీటిని తర లించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడును అని ము న్సిపల్ కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి యజమానులు అక్రమంగా మోటార్లు పెట్టినట్లు గుర్తిస్తే పురపాలక సంఘం చట్టం 1965 వాటర్ సప్లై నియ మావళి అనుసరించి చర్యలు తీసుకోబడునని ఆ ప్రకటనలో వివరించారు.

ఘనంగా మాకివలసలో అసిరితల్లి 'సిరిమానోత్సవం' వేడుకలు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని మాకివలస గ్రామంలో మంగళవారం శ్రీ అసిరితల్లి సిరిమానోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గత 30ఏళ్ళ క్రితం జరిగిన ఈ సిరిమానోత్సవం వేడుకలు నేడు గ్రామమంతా నిర్వహించారు. గ్రామానికి చెందిన శిమ్మ పాపినాయుడు గృహం నుండి ప్రారంభమైన ఈ సిరిమానోత్సవ వేడుకలు గ్రామమంతా ఊరేగించారు. ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే, బగ్గు రమణ మూర్తి, మాజీ మంత్రి, ధర్మాన ప్రసాద రావు, నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ అసిరితల్లిని దర్శించుకొని, సిరిమానోత్సవానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ పేరుతో కూటమి ప్రభుత్వం కుంభకోణం

- మహిళలను మోసం చేయడం టీడీపీ నైజం
- సూపర్ సిక్స్ అని బీసీలకు మోసం

విశాలాంధ్ర - ఆమదాలవలస : మహిళలకు అందజేసే ఉచిత కుట్టు మిషన్ల పేరుతో కూటమి ప్రభుత్వం మహిళలను మోసం చేసి 235 కోట్ల రూపాయల భారీ కుంభకోణానికి పాల్పడిందని శ్రీకాకుళం వైసీపీ అధికార ప్రతినిధి కోట గోవిందరావు విమర్శించారు. ఆమదాలవలస పట్టణంలో మంగళ వారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్ల పంపిణీలో రూ. 235 కోట్ల గోల్ మాల్ చేశారన్నారు. ఉచిత ముసుగు లో దోపిడీకి పాల్పడు తున్నారని ఆరోపించారు. కూట మి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుంద న్నారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ అమలు చేస్తామని ప్రజలకు మాయమా టలు చెప్పి అధికారం చేపట్టిన తర్వాత పథకాలను పక్కన పెట్టి బీసీల పేరుతో కుట్టు మిషన్ ల కుంభ కోణానికి తెరలేపారని విమర్శించారు. సీఎం చంద్ర బాబునాయుడు రాజకీయ అనుభవం ఇటువంటి అవినీతి చేసేందుకు పనికొస్తుందని అన్నారు. 50 సంవత్సరాలు దాటిన మహిళలకు భర్త చనిపోతే వెంటనే పెన్షన్ మంజూరు చేస్తున్నారని, 50 సంవ త్సరాల లోపు మహిళల భర్తలు చనిపోతే పెన్షన్ మంజూరు చేయడం లేదని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. పింఛన్లకు అర్హత ఉన్న లబ్ధిదారులకు మొండి చేయి చూపుతున్నారని అన్నారు. గత వైసిపి పాలనలో గడప వద్దకే పింఛన్ అందించే వారిని తెలి పారు. అర్హతే ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ పథ కాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కు తుందన్నారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించామని తెలిపారు. ప్రస్తుత కూటమి పాలనలో ఉపాధి హామీ కాంపౌండ్ నిధులు దుర్వినియోగం చేసి పంచాయితీ వ్యవస్థల ను నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాకు చెందిన సీనియర్ మంత్రి ఖజానా చూస్తే భయ మే స్తుందని అంటున్నారని, సీనియర్ మంత్రి కూడా అలా మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్నికలకు ముందు ఖజానా గురించి తెలియదా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో రైతులు రైతు భరోసా కేంద్రాల ద్వారా వ్యవసాయ సేవలను అంద జేశామ న్నారు. నేటి కూటమి పాలనలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు కోట వెంకట రామారావు, కోట జస్వంత్, మొండేటి కూర్మారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం

విశాలాంధ్ర సంతబొమ్మాళి/ కోటబొమ్మాళి : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మంగళవారం టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.తాగు నీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలకు వివరించారు. ప్రధానంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు వస్తున్నాయన్నారు. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతు న్నాయన్నారు. పథకాలన్నీ త్వరలో త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరిగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, మెరుగుదలే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన రీతిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖరీఫ్ సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష

సాగునీరు, విత్తన సరఫరాకు ప్రాధాన్యం

విశాలాంధ్ర - శ్రీకాకుళం : రానున్న ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరా, విత్తనాల పంపిణీని సన్నద్ధం చేసే అంశాలపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఈ రెండు అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సకాలంలో రైతులకు విత్తనాలు అందించాలని, సాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయాలు ఉండకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం, కలెక్టర్ గ్రామ వార్డు సచివాలయాల పరిశుభ్రత, సచివాలయ ఉద్యోగుల పనితీరు, మత్స్య పశుసంవర్ధక శాఖల పనితీరు, రహదారుల నిర్మాణం, భూవివాదాల పరిష్కారం, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఆసుపత్రులలో ఔషధాల లభ్యత వంటి ఇతర ముఖ్యమైన అంశాలపై కూడా చర్చించారు. పారిశుద్ధ్య పనులను ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని ఆయన ప్రత్యేకంగా సూచించారు. మత్స్యశాఖ చేపల పెంపకంపై, పశుసంవర్ధక శాఖ పశువుల వ్యాక్సినేషన్ కార్డుల పంపిణీపై సమగ్ర నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్య, వైద్య ఆరోగ్య శాఖల పనితీరును కూడా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రత, తాగునీరు టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రుల్లో మందుల లభ్యత వైద్యుల హాజరు వంటి విషయాలపై మండల స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ వనరుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని, పనులు ఆలస్యం చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ఆయా మండలాల నుంచి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రతీ పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి

జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎస్.వాణి

విశాలాంధ్ర - నరసన్నపేట : సమాజంలో ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందాలని నరసన్నపేట జూనియర్ సివిల్ కోర్టు మెజిస్ట్రేట్, ఎస్.వాణి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఆధ్వర్యంలో మండల న్యాయ సేవా సమితి కార్యక్రమం మే డే వారోత్సవాల్లో భాగంగా కార్మిక చట్టాల గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెజిస్ట్రేట్, వాణి మాట్లాడుతూ పేద, బలహీన, బడుగు వర్గాలకు చెందిన ప్రతీ వ్యక్తులు తమ సెల్ ఫోన్‌లో ఈ-శ్రామిక్ పోర్టర్‌ను డౌనలోడ్ చేసుకోవాలన్నారు. దీనివలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద వర్గాలకు అందిస్తున్న పథకాలు గూర్చి తెలుసుకోవటం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ అధికారులు రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, రావాడ కొండలరావు, కార్మిక శాఖ అధికారి, జయశంకర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, పుచ్చల కల్పన, న్యాయవాదులు, రోణంకి కృష్ణంనాయుడు, గొండు సత్యన్నారాయణ, జి.వి.వి.గణేష్‌నాయుడు(గణేష్), జామి కామేశ్వరరావు, రెడ్డి జగన్నాథం, జి.వి.రమణ, రాజ్‌కుమార్, ఆనందరావు, ముద్దాడ కృష్ణతేజ, ఎస్.ఐ, సిహెచ్.దుర్గాప్రసాద్, ఏ.ఎస్.ఐ, తులసినాయుడు, ద్విచక్ర వాహనాల వర్కర్లు పాల్గొన్నారు.

స్కిల్ హబ్‌లో కంప్యూటర్ కోర్సు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ మరియు ఆఫీస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కోర్సులలో నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణ నిర్వహించబడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గోవిందమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఆపైన చదువుకొన్న నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఆశక్తి గల అభ్యర్థులు అందరూ ఈ నెల 9వ తేదీ అనగా శుక్రవారం లోపల తమ సర్టిఫికెట్స్ తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ మరియు 2 పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తో స్కిల్ హబ్ లో సంప్రదించవలెను అని తెలిపారు. మరిన్ని వివరాలకు 9493290012 నెంబర్ కు సంప్రదించాలని తెలియజేశారు.

మూడు వికెట్ల తేడాతో కళింగపట్నం జయకేతనం

విశాలాంధ్ర - ఆమదాలవలస : ఆమదాలవలస కళాశాల మైదానంలో ఎమ్మెల్యే కప్పు టి20 క్రికెట్ మ్యాచ్ లో వీరఘట్టం జట్టుపై కళింగపట్నం జట్టు ఇప్పుడు వికెట్ల తేడాతో జయ కేతనం ఎగురవేసింది. మంగళవారం జరిగిన ఈ మ్యాచ్ లో సీఎం సిసి ప్రతి నిధి తమ్మినేని విద్యాసాగర్ నేతృత్వంలో ఇరు జట్లను పరిచయం చేసుకుని టాస్ వేశారు. టాస్ గెలిచి మొదటి బ్యాటింగ్ చేసిన వీరఘట్టం నిర్ణీత 20 ఓవర్లలో 168 పరుగులు చేశారు. తరు వాత బాటింగ్ చేసిన కళింగపట్నం జట్టు నిర్ణీత లక్ష్యాన్ని 19.2 ఓవర్ లలో 169 పరుగులు లక్ష్యాన్ని అధి గమించారు. ఇరుజట్లు హెరా హెరీగా పోరు సాగింది. ఉత్కంఠ పోరులో వీరఘట్టం ప్రత్యర్థుల పై కళింగప ట్నం విజయం సాధించింది. ఈ మ్యాచ్ కి ముఖ్య అతి థిగా విచ్చేసిన డాక్టర్ చాపర సుధాకర్ విజేతలను అభినందిం చారు. టోర్నమెంట్ ఆర్గనైజర్ తమ్మినేని విద్యా సాగర్ మరియు లోకల్ బాయ్స్ పాల్గొన్నారు.

తెల్లదోమ నివారణకు చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కవిటి : ఉద్దానంలో కొబ్బరికి తెల్లదోమ ఆసించడం వల్ల రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని వాటిని అరి కట్టేందుకు ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకు రావాలని విశాఖ పట్టణం వచ్చిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డిని శ్రీకాకుళం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పూడి కిరణ్‌కుమార్ విశాఖ ఎయిర్పోర్ట్‌లో కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్ల దోమతో ఉద్దానంలోని కొబ్బరి తోటలు నాశనమవు తున్నాయని, నివారణకు మందులను డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే ఫలితం ఉంటుందని ఆ విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

జీడి తోటలో పండిన లిచీ ఫ్రూట్స్

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బల్లి పుట్టుగ గ్రామం వజ్జ. గోపాలరావు జీడి తోటలో లిచీ పం డించారు. ఉద్దానంలో అరుదుగా పండే పండ్లు వీటిని చూసేందుకు పలువురు ఎగబడ్డారు. లిచీ పండ్లలో వాపు మరియు నొప్పిని తగ్గించడంలో సహాయపడే రసాయనాలు ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని ఉత్తేజపరుస్తుంది. ఇది యాంటీఆక్సిడెంటుగా కూడా పని చేస్తుందని వైద్యులు తెలిపారు. ఇది ఉద్దానంలో తోటల్లో పండే పంట కానప్పటికీ గోపాలరావు కృషితో ఈ పంటను పండించడంతో ఆయన్ని పలువురు అభినందించారు.

మెమోరియల్ క్రికెట్ కప్ కైవసం చేసుకున్న టెక్కలి టీమ్

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత కొద్ది రోజుల నుండి నిర్వహిస్తున్న కరకవలస రమేష్, ధర్మాన చంద్రశేఖర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసింది. సుమారు 28టీంలు పాల్గొన్న ఈ క్రికెట్ పోటీల్లో విజేతగా టెక్కలి టీం నిలిచింది. వానవానిపేట టీం రన్నర్ అప్‌గా నిలిచారు. విజేతలుగా నిలిచిన టెక్కలి టీంకు కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, రమేష్, చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు క్రికెట్ కప్, నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఏ అధ్యక్షులు, కరకవలస శ్రీకాంత్(బప్పి), కార్యదర్శి, గొద్దు చిట్టిబాబు, క్రికెట్ టీం ప్రతినిధులు, చందు మాస్టర్, ఈగల వేణుగోపాలరావు, కుంచె గోపి, శ్రీను, అల్లంశెట్టి రవి, నక్క రాము, శివాజీ, కుప్పాల శ్రీనివాసరావు, పొట్నూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చింతామణి సంబరం

విశాలాంధ్ర - కవిటి : కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారి సంబరంను బూర్జపాడుకు చెందిన భక్తులు కొర్లాపు సంతోష్ కుటుంబ సభ్యులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అమ్మవారి ప్రతి రూపమైన గజముద్దలను మేళతాళాలు, కాళీకా నృత్యాలతో ఊరేగించి గుడి వద్దకు చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

శిర్డిసాయి ఆలయం ప్రతిష్టాపన మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - నందిగాం : మండలం దిమ్మిడిజోల గ్రామంలో నూతనంగా నిర్మించి షిర్డిసాయి ఆలయ ప్రతిష్టాపన మహెూత్సవాలు మంగళ వారం ప్రారంభమయ్యాయి. బాబా చిత్ర పటాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగించి సాయంత్ర విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం తదితర పూజలను చేపట్టి ఆలయంలో ఉంచి నీరాజనం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

సారవకోట గ్రంథాలయంలో పొడుపు కథల పోటీలు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సార్వకోట బాపూజీ స్మారక గ్రంథాలయంలో మంగళవారం పొడుపు కథలు పోటీలు నిర్వహించారు. వేసవి శిక్షణ తరగతులో భాగంగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిని డి సాయమ్మ తెలిపారు. పొడుపు కథలు విషయాలపై హాజరైన పిల్లలకు తెలియజేశారు. పిల్లలు కూడా వారికి తెలిసిన పొడుపు కథలను వివరించారు ఆమెతోపాటు సహాయాధికారి ఆర్ రామకృష్ణ, సుమారు 15 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఏపీ ఈసెట్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డిప్లమో ఉత్తీర్ణులై ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశానికి మంగళవారం నిర్వహించిన ఏపీ ఈసెట్-2025 జిల్లాలో నాలుగు కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగింది. రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షను నిర్వహించారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో తొలి షిఫ్ట్లో 250కు 245 మంది, రెండో షిఫ్ట్లో 186కు 180 మంది హాజరయ్యారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరిం గ్ కళాశాల (ఎచ్చెర్ల)లో తొలి షిఫ్ట్లో 160కు 157 మంది హాజరయ్యారు. శివానీలో రెండు పూటలా, వెంకటేశ్వరలో ఒక పూట ఆన్లైన్లో ఈ పరీక్ష జరిగింది. జేఎన్టీయూ (అనంతపురం) పర్యవేక్షణలో ఈ పరీక్ష జరిగింది.

ఘనంగా శ్రీ గోదావరి పోలమ్మ తల్లి ఉత్సవాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : కోర్కెలు తీర్చే కల్పవల్లి భక్తులు పాలిట కొంగు బంగారమైన శ్రీ గోదావరి పోలమ్మ తల్లి ఉత్సవం మండల కేంద్రం సంతబొమ్మాళి లో మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏటా ఇదే నెలలో ఒక రోజు జరిపే ఈ పండగ భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఉదయం నుంచి అమ్మవారి కి భక్తులు ముర్రాటులు సమర్పించి వారి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే సాయంత్రం వేల గ్రామ దేవత ను పుర వీధులలో డప్పులు, తప్పేటగుళ్ళు,కోయి దాన్సులు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తరలి వెళ్లి అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. ఈ అమ్మవారు వెంట చిన్న పెద్ద తారతమ్యం లేకుండా గ్రామస్తులు అంతా సంఘటింగా తరలి వెళ్లడం విశేషం. ఇలా ఊరేగింపు అనంతరం గోదావరి పోలమ్మ ఆలయం వద్ద ముర్రటాల తో అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ పెద్దలు, యువతి యువకులు, మహిళలు ఎక్కువ మంది పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన మంత్రి అచ్చంనాయుడు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం లక్కీవలస పంచాయితీలో గల గెద్దలపాడు గ్రామానికి చెందిన మంకు దాలయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కును రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చంనాయుడు మంగళవారం అందజేశారు. కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో గల మంత్రి క్యాంప్ కార్యాలయంలో 34వేల 500 రూపాయలు చెక్కును అందజేసిన అనంతరం మాట్లాడుతూ, పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ఎంతో శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కీవలస పంచాయతీ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పిట్ట రాజులు ఉన్నారు.

9న విజయ భవాని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

- నేటి నుంచి మండప అర్చన
- వచ్చేవారం విజయ భవాని నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర - ఆమదాలవలస : శ్రీ విజయ భవాని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం,విజయ భవాని సహిత శంకర, అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్యం, శనైశ్చర, మహాలక్ష్మి సరస్వతి, హనుమాన్ విగ్రహ యంత్ర, ప్రాణ ప్రతిష్ట మహెూత్సవం శ్రీ శృంగేరి పీఠాధిపతులచే నిర్ణయించిన ముహూర్తానికి 9వ తేదీ శుక్రవారం 10 గంటలకు ప్రతిష్టా కార్యక్రమం జరుగు తుందని విజయ భవాని కమిటీ సభ్యులు తంబి భవాని, సాయి, రాజేంద్ర, శ్రీరాములు, షణ్ముఖ భవా నీలు తెలిపారు. ఏ ప్రాంగణంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రాంగణంలో మంగ ళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తుని తపోవన మఠాధిపతి పూజ్య శ్రీ సచ్చిదానంద మహా స్వామి సరస్వతి మహాస్వామి కరకమలములచే వైభవోపేతంగా ప్రతిష్ట నిర్వహించబడునని వివ రించారు. ఏడవ తేదీ బుధవారం వైశాఖ శుద్ధ దశమి రోజున ఉత్సవ విగ్రహాలతో గ్రామ తిరు వీధి, గణపతి పూజ, వైదిక పుణ్యాహ వచనం, పంచగవ్య ప్రాసన నీరాజనం మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహిస్తా రు. మధ్యాహ్నం అగ్ని మదన ప్రయోగం జలాధివాసం వేద స్వస్తి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 8వ తేదీ గురువారం నాడు మంటప అర్చన క్షీరాధివాసం కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని వివరించారు. బ్రహ్మశ్రీ బలివాడ రాజేష్ శర్మ, బ్రహ్మశ్రీ కిషోర్ శర్మ, బ్రహ్మశ్రీ గిరి శ్రీనివాస శర్మ ల సహకారంతో జరపబడు నని తెలియజేశారు. ఆముదాలవలస లో ఈ ఆలయ ప్రతిష్ట జరిగిన తరువాత వైభవోపేతంగా వెలుగుందు తుందని బ్రహ్మశ్రీను వివరించారు. గణపతి ఆలయం తో ప్రారంభమైన విజయ భవాని విగ్రహ ప్రతిష్ట ఆము దాలవలస వైభవాన్ని ప్రతిష్టను కీర్తి దశల దిశ దశల వ్యాప్తి చెందుతుందన్నారు.2017లో ప్రారంభించిన ఆలయ పనులు కరోనా కాలం లో రెండేళ్ల పాటు నిలిచాయని బ్రహ్మశ్రీ లు చండీ యాగం నిర్వహించిన తర్వాత ఆలయ పనులు పూర్తి స్థాయిలో జరిగాయి అన్నారు. 9వ తేదీ శుక్రవారం 10 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వ హించ నున్నామన్నా రు. మహా పూర్ణాహుతి ప్రథమార్చన శ్రీ భవాని శంకర శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతిష్టా కార్యక్రమం ముగిసిన తరువాత ఆలయానికి నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు పరిసర గ్రామ ప్రజల ఆర్థిక సహాయ సహకారాలతో పరిసర గ్రామ ప్రజల ఆర్థిక సహాయ సహకారాలతో ఈ మహత్తర కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు భవానీలు తెలిపారు.9వ తేదీ మహానంది ప్రసాద వితరణ జరుగుతోందని తెలిపారు. ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఆలయ అభి వృద్ధికి దాతల సహకారం యన లేనిది అన్నారు.

ఈ నెల 7 నుండి పారశెల్లిలో శ్రీ అసిరితల్లి పండుగలు

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని పారశెల్లి గ్రామంలో ఈ నెల 7వ తేదీ నుండి 13వ తేదీ వరకూ శ్రీ జల భవానీ సమేత కేదారేశ్వర స్వామివారి వార్షికోత్సవాలు, శ్రీ అసిరితల్లి అమ్మవారి ఘటాల పండుగ వేడుకలు ప్రారంభమవు తాయని పంచాయితీ సర్పంచ్, డబ్బీరు కిరణ్ చంద్ పట్నాయిక్ తెలిపారు. మంగళవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ ఆలయ అర్చకులు, పాగోటి నాగభూషణరావు, గ్రామ పురోహితులు, మావుదూరి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో 7వ తేదీ ఉదయం 6.30గంటలకు విఘ్నేశ్వర పూజ, నవగ్రహ అర్చనతో ప్రారంభమవుతుందన్నారు. 8వ తేదీనాడు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం, సాయంత్రం దీపారాధన కార్యక్రమం, 9వ తేదీ వేకువజామున 4గంటలకు శ్రీ అసిరితల్లి విగ్రహాన్ని పారశెల్లి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు, ఉదయం 6.51గంటలకు శ్రీ అసిరితల్లి ప్రతిష్టా కార్యక్రమం, 10వ తేదీన శ్రీ లక్ష్మీ గణపతి హెూమం, శ్రీ సిద్ధి, బుద్ధి సమేత గణపతి కళ్యాణ మహెూత్సవం, 11వ తేదీ 9గంటలకు సామూహిక సూర్య నమస్కారాలు, 13వ తేదీ సాయంత్రం 3గంటలకు ముర్రాటలతో అమ్మవారి ఎంఢ్ల వారాలు నిర్వహిస్తామన్నారు. ఆరు రోజుల్లో నిర్వహించే ఈ వేడుకల్లో రాత్రి వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అలాగే ఈనెల 8, 10వ తేదీల్లో మహా అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ దైవ కార్యక్రమాలకు గ్రామస్థులందరూ హాజరై విజయవంతం చేయాలని పంచాయితీ సర్పంచ్, కిరణ్ చంద్ పట్నాయిక్ కోరారు.

విద్యార్థులలో విజ్ఞానదాయకమైన విషయాలపై అవగాహన

విశాలాంధ్ర - టెక్కలి : విద్యార్థులలో విజ్ఞానదాయకమైన విషయాలు పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా జె.వి.వి అధ్యక్షులు కుప్పిలి కామేశ్వర రావు అన్నారు. మండల కేంద్రంలో శ్రీ ప్రజా చైతన్య కళా సమితి ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరంలో పదవరోజు సందర్భంగా విద్యార్థులలో విజ్ఞానదాయకమైన విషయాలు మరియు మూఢనమ్మకాలు పట్ల అవగాహన చైతన్యం కలిగించే నిమిత్తం జనవిజ్ఞాన వేదిక శ్రీకాకుళం జిల్లా ప్రతినిధులచే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పిలి కామేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు మరియు మూఢ నమ్మకాల పై చైతన్యం గూర్చి పలు ప్రదర్శనలు చేశారు. జె.వి.వి పూర్వపు అధ్యక్షులు మెలియాపుట్టి ఎంఈఓ మల్లారెడ్డి పద్మనాభరావు కార్యాకారణ సంబంధాన్ని తెలిపే పలు అంశాలను ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా ఉదాహరణగా కర్పూరం వెలిగించి నోట్లో ఉంచడం, మండుతున్న దివిటీతో చేతి పై రుద్దడం, దాసుళ్ళు, మంత్రగాళ్లు పేరుతో ప్రజల్ని మోసం చేస్తున్న మాయగాళ్లు చేసే విన్యాసాలు పై చైతన్యం కలిగించే ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేవివి సభ్యులు పాలవలస ధర్మారావు,తమ్మినేని వైకుంఠరావు తోపాటు ఆకుల ప్రకాష్ రావు, కళా సమితి ప్రతినిధులు డి.ఎ.స్టాలిన్, మూల తాతయ్య, యు. గణపతిరావు, చిలుకు కృష్ణారావు, మోహన్ గౌడ్, ఆర్వీ రమణమూర్తి, తూట భాస్కరరావు ఏ.చిట్టన్న పాల్గొన్నారు.

ఉచిత వ్యాయామ మరియు ఆటల మారథాన్-ఏ 30 రోజులు

విశాలాంధ్ర - రణస్థలం : మండలం జె.ఆర్. పురం లో గల మన హై స్కూల్ గ్రౌండ్ లో బుధవారం నుండి జరపబడుతున్న "ఉచిత వ్యాయామ మరియు ఆటల మారథాన్ ఏ 30 రోజులు" కార్యక్రమంలో భాగస్వాములై మన చిన్నారులతో పాటు మనము కూడా ఉత్సాహంగా, ఉల్లాసంగా ప్రతిరోజూ మన ఆరోగ్యం కోసం మనం మన సమయాన్ని వెచ్చిద్దామని ఫిజికల్ ఫిట్నెస్ డైరెక్టర్ అంబేద్కర్ యూనివర్సిటీ పీడీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మారథాన్ లో వివిధ రంగాలలో నిష్ణాతులైన కోచ్‌లు మనకు తర్ఫీదు ఇస్తారని, ప్రతి రోజూ ఉదయం 5.30/6.00 గంటల నుండి 7.30/8.00 గంటల వరకు ఆడుతూ పాడుతూ మన ఆరోగ్యాన్ని మనం రక్షించుకుందామని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి రోజూ ఒక్కొక్క దాతలు పాలు/అంబలి మరియు అరటిపళ్ళు లేక బాయిల్డ్ నట్స్ అందజేస్తారన్నారు. మరెందుకు ఆలస్యం, ఇందులో మనందరం పాలుపంచుకొని మన చిన్నారులకు ఫిజికల్ ఫిట్నెస్ ఎంత ముఖ్యమో తెలియజెద్దామని పీడీ శ్రీనివాసరావు కోరారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎంఈవో కారు పున్నయ్య అన్నారు. మండలంలోని చినకొంగరాం గ్రామంలో స్థానిక సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించినవారికి సోమవారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. ముద్దాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి మండలంలో అత్యధిక మార్కులు 577 సాధించిన నక్క షర్మిల, 566 మార్కులు సాధించిన తుర్ల హారికలతో పాటు మొత్తం 18 మందికి జ్ఞాపికలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం దున్న రామ్మోహనరావు, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు వి.తవిటిరాజు, ఎం. జనార్ధనరావు, మాజీ ఎంపీటీసీ గుండ రవి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రాంబాబు, డోకి కమల. నక్క వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.